# కిటుకు

## కె.కె. రఘునందన



"ఏమండీ! మరోసారి చెపుతున్నాను. గుర్తుంచుకోండి. ఎవళ్ల కాళ్లు పట్టుకుంటారో ఏమో ... నాకు తెలీదు. అయినా ఇన్నేళ్లు వచ్చాయి ... మీకు తెలీదేమిటి? మన వాసుగాడికి ఈ యేడైనా సీటు వచ్చేటట్లు చూడండి. ఈ రోజుల్లో మనం మామూలుగా...: అమాయకంగా బ్రతికేస్తే లాభం లేదండీ ... దేన్నైనా కిటుకుతో సాధించాలి."

నేను విశాఖపట్టణం బయలుదేరేముందు శ్రీమతి చెప్పిన మాటలు మరోసారి గుర్తుకొచ్చాయి.

నా జీవిత భాగస్వామిగా అడుగుపెట్టిన నాటినుంచీ దీప్తి అంతే! ప్రతీ విషయాన్నీ పదేపదే గుర్తు చేస్తుంది: అది కొందరికి చాదస్తంగా కనిపించవచ్చుకాని నా నుట్టుకు అది మంచి పద్ధతే! కారణం దీప్తి వాస్తవాన్ని గుర్తించి దాని గురించి చెప్పి ఆ విధంగానే నడుచుకోమంటుంది.

ఇంటినుంచి రంగడి కిల్లీబడ్డీ దగ్గరకు వచ్చి పది నిముషాలయింది. ఇంకా కోటపాలెం బస్సు రాలేదు. వచ్చే సూచనలు కూడా కనిపించ లేదు.

విసుగ్గా వాచీ కేసి చూసాను.

ఏడున్నరయింది.

ఈ ప్రపంచాన్నయినా మార్చవచ్చునేమో కానీ బస్సులను సరిగ్గా టైము కొచ్చేటట్లు చెయ్యడం మాత్రం సాధ్యం కాదనిపించింది.

ఇలా ఆలోచిస్తూండగానే కోటపాలెం బస్సు వచ్చి ఆగింది. బస్తాలో దూది దిట్టంగా కూరబడ్డట్టు జనం నిండుగా ఉన్నారు. బస్సు ఓ నైపుకు రాక్షసపక్షి రెక్కలా వాలిపోయింది. ఫుట్‌పాత్ భూమికి అంటుకుపోయి రోడ్డు రాపిడికి అరిగిపోతుందా అనిపించింది.

ఎలాగో కండక్టర్‌ని 'అర్జంటుగా పనుంద'ని బ్రతిమాలి— ఇస్త్రీబట్టల్నీ, అప్పుడే దువ్విన క్రాఫింగ్‌ని లెఖ్కచెయ్యకుండా పూర్వాశ్రమంలో మునివర్యుడిలా ఒంటికాలి తపస్సుకు పూనుకుని బస్సెక్కాను.

ఆ జనం మధ్య ... ఊపిరాట్టంలేదు.

సీతారామునిపేట ... గొర్లిపేట .. క్రొత్తపేట ... నెల్లిమర్ల ... ఇలా ఎక్కేవాళ్లని ఎక్కించేస్తున్నాడు.

అయినా యిటువంటి బూట్లు వేసుకుని కిక్కిరిసిన బస్సులో ఎందుకు ఎక్కడం? అంటూ ఓ బట్టతలాయన నేను చూసుకోకుండా కాలు త్రొక్కిన నేరానికి నామీద చిరాకు పడ్డాడు.

అసలా బస్సులో ఎలాగైనా విజయనగరం వెళ్లి ఎనిమిది గంటలకు బయలుదేరే నాన్‌స్టాప్ బస్సులో విశాఖ వెళ్లాలని నా తపన. అందుకే కిక్కిరిసిన బస్సులో ఈ ప్రయాణం.

విజయనగరం బస్సు చేరిందనటానికి నిదర్శనంగా బస్సు స్టాండులో మురికి వాసనంతా మా ముక్కు పుటాల్ని అదరగొట్టింది.

బస్సు దిగి ఒక్కసారి తృప్తిగా గాలి పీల్చాను. చెదరిపోయిన జుత్తుని సరి చేసుకున్నాను.

"విశాఖపట్టణము పోయే నాన్‌స్టాప్ బస్సు బయలుదేరుటకు సిద్ధముగా నున్నది." మూడు భాషల్లోనూ వినిపించిన ప్రకటన విని పరిగెత్తి బస్సెక్కాను. అప్పటికే అది కదలటానికి సిద్ధంగా ఉంది.

అన్ని సీట్లు నిండిపోయాయి. ముందర ఒకేఒక్క సీటు మాత్రం ఖాళీగా ఉంది. ఆ ప్రక్కతన్ని అడిగి కూర్చోబోయాను. "లెండి... లెండి యిది ఎమ్మెల్యేగారి సీటు... ఇది మరెవ్వరికీ ఇవ్వరు. ఇదిగో రెండు టిక్కెట్స్ తీసాను ఇంకాయన వచ్చేస్తారు." అంటూ నన్ను లేవగొట్టాడు.

దిక్కులేక నిల్చున్నాను. నాలాగే ఓ పది మంది దాకా అడిగి డీలాపడిపోయారు. ఈలోగా కండక్టర్ 'టిక్కెట్ టిక్కెట్' అని అరుచుకుంటూ వచ్చాడు.

టిక్కెట్ తీసుకుని నిల్చున్నాను.

ముందుకెళ్లాక కండక్టర్ నాలాగే ఆ కుర్రాడిని సీటు ఎవరికని ప్రశ్నించాడు.

"ఎమ్మెల్యేగారి కండీ!" చెప్పాడు

"ఏ సమితి ?" కండక్టర్ ప్రశ్న.

చెప్పాడు కుర్రాడు.

మరేం మాట్లాడకుండా తన సీట్లోకి వెళ్లి కూర్చుని ఎస్సార్ పూర్తిచేసి బయలదేరమని డ్రైవర్‌తో చెప్పాడు.

బస్సు స్టార్టయింది.

# ప్రజా ప్రతినిధులు

ప్రాచీన కాలంలో రాజులు తమ రాజ్యంలోని ప్రజల యోగక్షేమాలను గమనిస్తూ, తమ బిడ్డల మాదిరిగా చూచుకునేవారు. ప్రజలకు ఎలాటి కష్టాలూ ఉండేవి కావు. రాజును ప్రజలు దైవసమానంగా గౌరవించేవారు. వేనుని కాలంలో ఆ రాజ ప్రజా కంటకుడుగా ఉన్నందున్న ప్రజలు అతన్ని రాజ్యపాలన నుండి తొలగించినా, అతని కుమారుడైన పృథువునే చక్రవర్తిగా చేశారు. కాని కాలక్రమాన పాలకులు స్వార్థపరులై, ప్రజల మంచిచెడ్డలను గమనించక, వారిని హింసిస్తూ ఉన్నందున, రాజులు పాలకులుగా ఉండరాదనీ, ప్రజా ప్రభుత్వం ఏర్పడాలనీ ప్రజలలో గట్టి అభిప్రాయం ఏర్పడింది. ఒక్క భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోని యితర దేశాలలో కూడా ప్రభువులపై తిరుగుబాట్లు జరిగి, ప్రజా ప్రభుత్వం ఏర్పడుతూ వచ్చింది. అమెరికా, ఫ్రాన్సు, రష్యా మున్నగు దేశాలు మనకంటే ముందే స్వాతంత్ర్యం సంపాదించాయి. భారతదేశం గాంధీ మహాత్ముని నాయకత్వంలో పోరాటం సలిపి, స్వాతంత్ర్యం సంపాదించింది. ప్రభుత్వం ఏర్పడింది.

ఆయా ప్రాంతాలలోని ప్రజలు తమ క్షేమాన్ని కోరగలరనే నమ్మకంగల వ్యక్తులను తమ ప్రతినిధులుగా ఎన్నుకుంటారు. ఆ ప్రతినిధుల నాయకుడు మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసి, తాను ముఖ్య పాత్రను వహించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తాడు. ప్రజల విశ్వాసాన్ని కోలుపోయినప్పుడు ప్రభుత్వం నిలవదు. అందువల్ల ప్రతినిధులు ప్రజల కష్టసుఖాలను బాగా గమనిస్తూ, తమ ప్రభుత్వానికి మంచి పేరు తేవలసి ఉంటుంది. విమర్శిస్తే కోపించి శాంతాన్ని పోగొట్టుకో కూడదు.




## ధర్మపథం

### బులుసు వెంకటరమణయ్య

రెండేళ్ళనుంచీ వానలులేక మద్రాసు, పరిసర ప్రాంతాలలో నీటి ఎద్దడి అధికమయింది. తాగడానిక్కూడా నీళ్ళు దొరకడం కష్టమైపోయింది. పగలు తమతమ పనులకు పోయి వచ్చిన ప్రజలు రాత్రి నిద్రమాని నీటి వేటకు బయలుదేరవలసి వస్తున్నది. పరిస్థితులను గమనించడానికొ ఒక చోటికి ఇద్దరు ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, పత్రికలవారూ వెళ్ళగా, ఒక వ్యక్తి ''నీళ్ళలేక చచ్చిపోతున్నాం. మీరు ఫోటోలు తీయించుకుని పేపర్లలో పడడానికీ, దానికీ వస్తారుగాని మా కష్టాలను గమనించరు'' అని అన్నాడట! ఒక ప్రజాప్రతినిధి కోపించి ఆ వ్యక్తినితోసివేశాడట. ఒక స్త్రీ ఆ వ్యక్తిని కాపాడిందట! ఆ ప్రతినిధి పత్రికలవారితో ''ఈ విషయం పేపర్లో వెయ్యకుండా ఉంటే మంచిది. ఒక వేళ మీరు వేసినా నేను లెక్కచెయ్యనులెండి'' అన్నాడట!

ఇలాంటి ప్రజా ప్రతినిధులు ఉంటే ప్రజల అగచాట్లకు అంతం ఉండదని పిస్తుంది.

ఇంతలో గబుక్కున ఓ బట్టతలాయన బస్సెక్కాడు. ఇందాకటి కుర్రాడు ఆయన్ని చూడగానే — ''రండి ఎమ్మెల్యేగారూ! నమస్కారం'' అని లేచి వినయంగా నమస్కరించాడు.

కండక్టర్‌కూడా నమస్కారం పెట్టాడు.

నేనాసక్తికరంగా చూసానతనివంక...

బంగినపల్లి మామిడిపండులా నిగ నిగలాడుతున్న ముఖం... ముందుకు పొడుచుకు వచ్చిన బొజ్జ... ఖరీదైన బట్టలు...

ఎందుకో రాజకీయ నాయకుణ్ణి చూడగానే నాకు వాళ్ల సంభాషణపై ఆసక్తి పుడుతుంది.

బస్సు శరవేగం పుంజుకుంది...

''ఈసారి మాత్రం ఎలాగైనా సాధించాలి సార్!'' అన్నాడు కుర్రాడు.

''తప్పకుండా! ఈసారి మిస్ అయితే మన ప్రిస్టేజ్ ఏంకాను? ఈ 'ఎమ్.ఎల్.ఏ.' గిరి విలువేముంటుందికనుక'' అన్నారు ఎమ్.ఎల్.ఏ. గారు మీసాలు మెలివేస్తూ.

## కిటుకు

ఇంకా ఆ కుర్రాడు ఏవేవో అడుగుతున్నాడు. ఎమ్మెల్యే సమాధానం యిస్తున్నాడు... క్రొత్త పార్టీ గెలుపుమీద... యిప్పుడు వాళ్ళు వాగ్దానాల్ని అమలుపరిచే తీరుపైన రకరకాలుగా విమర్శిస్తున్నారు యిద్దరూ.

వాళ్ళు ఏదో ముఖ్యమైన పనిమీద విశాఖ వెళ్తున్నట్టు గ్రహించాను.

పుష్పక విమానంలా ఝామ్మని పోతోంది నాన్‌స్టాప్. ఇంకా ఎమ్మెల్యేగారి సంభాషణ ఆగలేదు.

ఇలా ఓ గంట గడిచేసరికల్లా అందాల విశాఖను చేరింది బస్సు.

ఆర్టీసీ కాంప్లెక్సులో దిగాను.

ఆ కుర్రాడు, ఎమ్మెల్యే కూడా దిగి కాంప్లెక్సులో హోటల్‌కు దారితీసారు... ఆవురావురుమంటున్న కడుపులో కాస్త టిఫెన్ పడేద్దామని నేనూ వెళ్లాను.

నేను వాళ్ళకెదురుగా కూర్చున్నాను.

సర్వరొచ్చి నిలబడ్డాడు. వాళ్ళు కాఫీ చెప్పారు.

''ఏమండీ! ఎమ్మెల్యేగారూ! ఏమిటి సంగతి...యిప్పుడు మనం వెళ్లవలసింది చెంగల్రావు పేటేనా!'' అన్నాడు ఆ కుర్రాడు.

''పోన్లెద్దూ బుజ్జీ...ఏదో నాకు పనుందని బస్సుకు రావటం లేటవుతుందని ... సీటు ఎలాగైనా రిజర్వ్ చేయించాలని చెప్పి ఏదో కిటుకు చెప్పాను. అంతేగాని బస్సు దిగాక కూడా 'ఎమ్మెల్యే' అంటూ ఏమిటా హాస్యాలు ...'' అంటూ చిలిపిగా బుగ్గమీద కొట్టాడు అభినవ ఎమ్మెల్యే.

అంతే! ఒక్కసారి వాళ్ల మాటలకు కళ్లప్పగించి చూస్తూండి పోయాను.

'' దేన్నైనా ''కిటుకుతో'' సాధించాలి '' శ్రీమతి చెప్పిన మాటలు పదే పదే మార్మోగసాగాయాక్షణం. ★